నేడు ప్రజావాణి కార్యక్రమం

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఉపకమిషనర్ రవి కుమార్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, రాజేంద్రనగర్, సులేమాన్‌నగర్, శాస్త్రిపురం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లకు చెందిన ప్రజలు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై సమస్యలపై ఫిర్యాదు చేయాలని కోరారు. అన్నీ శాఖాధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని హాజరవుతారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు



ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ వద్ద సిబ్బంది

బండ్లగూడ: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. భారీ వర్షాల కారణంగా ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. చెట్లు కూలినా, స్తంబాలు పడిపోయినా, రోడ్లు జామ్ అయినా, మీ కాలనీల్లో నీరు నిలిచిపోయినా ఫిర్యాదులు చేయాలన్నారు. ఫోన్ నెంబర్ 9030740042, 9121106519లో ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని సూచించారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



రవి కుమార్, సర్కిల్ ఉప కమిషనర్

రాజేంద్రనగర్: వర్షాలు పడుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ మాన్‌సూన్ సిబ్బందితో పాటు జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవి కుమార్ వెల్లడించారు. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, రాజేంద్రనగర్, సులేమాన్‌నగర్, శాస్త్రిపురం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలో ప్రధాన రహదారులపై నిలిచిన వరద నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది సైతం నిరంతరం విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్రజలు రహదారులు, ఖాళీ ప్రదేశాలు, ఓపెన్ పాయింట్లలో చెత్తను వేయరాదని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో తమ ప్రాంతంలో ఎలాంటి సమస్య ఉన్న తమకు నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు.

'ఒక వర్సిటీకి దాశరథి పేరు పెట్టాలి'

రాయదుర్గం: రాష్ట్రంలో ఏదో ఒక విశ్వవిద్యాలయానికి దాశరథి పేరు పెట్టాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ మాజీ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆన్‌లైన్ ద్వారా గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ నుంచి ఆయన కరీంనగర్‌లోని భవానీ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన దాశరథి కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ నిత్య పోరాట స్ఫూర్తిగా దాశరథి నిలుస్తారని, నిజాం పాలకుల చేతిలో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కోల్పోయి జీవచ్ఛవాల్లా బతుకుతున్న రోజుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు దాశరథి కృష్ణమాచార్య అని కొనియాడారు. దాశరథి స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి ఇటువంటి కవి సమ్మేళనాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పలువురు కవులు, వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే పర్యావరణ పరిరక్షణ

శేరిలింగంపల్లి: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ సుదర్శన్‌నగర్ కాలనీలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గ్రీనరీ అభివృద్ధితో కాలుష్యాన్ని అరికట్టవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్కను నాటాలని సూచించారు. కాలనీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటయ్య, సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ విష్ణు, ట్రెజరర్ సుధాకర్, జాయింట్ ట్రెజరర్ కోటేశ్వరరావు, కాలనీ వాసులు ఉపేందర్, జగదీష్, రాజేంద్రచారీ, యోగేష్, సుబ్రమణ్యం, నిర్మల్ కమార్, యోగానంద, శ్రీధర్‌రెడ్డి, అరుణ్, అర్బన్ బయోడైవర్సిటీ సూపర్‌వైజర్ గోపాల్, నాయకులు రమేష్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నంకు ఆహ్వానం

చార్మినార్: బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఉప్పుగూడ మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ జనగామ సూదన్ గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. తమ ఆహ్వానం మేరకు ఉత్సవాల్లో పాల్గొంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కీర్తి నరేందర్ ముదిరాజ్, సతీష్, ప్రదీప్, ఆనంద్ తదితరులున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

అబిడ్స్: శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని సౌత్‌వెస్ట్‌జోన్ డీసీపీ చంద్రమోహన్ పేర్కొన్నారు. నూతన డీసీపీగా నియమితులైన చంద్రమోహన్‌ను రాష్ట్ర కురుమ యువజన సంఘం అధ్యక్షుడు తూంకుంట అరుణ్‌కుమార్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ..బోనాలకు అన్ని ప్రాంతాల్లో బందోబస్తు చేపడుతున్నామన్నారు. అడిషనల్ డీసీపీ అశ్వక్, శోభాపాండే, లక్ష్మణ్, జస్‌రామ్ పాల్గొన్నారు.



శంషాబాద్ మండలం దొడ్డి గ్రామంలో ఆదివారం నల్లపోచమ్మ ఆలయ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు బండి గోపాల్, పాపయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి



మధ్యక్షేత్ర కార్యదర్శి అయాచితుల లక్ష్మణరావును సన్మానిస్తున్న ఆచార్య బృందం



గురువు రవళిని సత్కరించిన కన్మణి వెల్నెస్ కేంద్రం సభ్యులు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పెండ్యాల చంద్రమోహన్, విద్యార్థులు

రాజేంద్రనగర్: గురుపౌర్ణమి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ, సాయిబాబా మందిరాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో ఆలయాలను అందంగా ముస్తాబు చేశారు.

విశ్వగురుపూర్ణిమ వేడుకలు..

బండ్లగూడ: శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో ధ్యానమనోప్రస్థానంలో శ్రీ విశ్వ గురుపూర్ణిమ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్రాంత తెలుగు ఆచార్యులు గౌరీ శంకర్ పాల్గొని శ్రీశ్రీశ్రీ గురువు విశిష్టమైన ఆసన, ప్రాణాయామం, ధ్యాన విధానంపై వివరించారు. గురుపూర్ణిమ సందర్భంగా జ్ఞాన దాత గురువులను పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి రచనలు మానవాళికి దివ్య జ్ఞానాన్ని అందిస్తున్నాయన్నారు. గురువు విశ్వస్ఫూర్తి వైజ్ఞానిక ఋషిగా, పూర్ణగురువుగా సర్వ మానవాళికి ఆదర్శప్రాయుడని అన్నారు. డాక్టర్ లక్ష్మీనారాయణ



విద్యార్థులకు ఉచితంగా సైకిల్ అందజేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ గురువు ప్రస్థాన ధ్యానం ద్వారా మానసిక, సామాజిక మార్పు తీసుకురావచ్చునన్నారు. గురుపూర్ణిమ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అలాగే విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, భక్తులు, పాల్గొన్నారు.

శ్రీ శారదాధామంలో..

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ శారదాధామంలో గురు పౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. శారదాధామం ప్రబంధకారిణి కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, సభ్యులు, ప్రధానాచార్యులు శ్రేరామోజు భిక్షపతి, ఆచార్య బృందం ఆధ్వర్యంలో విద్యాభారతి దక్షిణ మధ్యక్షేత్ర కార్యదర్శి అయాచితుల లక్ష్మణరావును ఆచార్యుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్యుడిలో వెలుగును నింపేది గురువు మాత్రమేనని, అందుకే గురుపౌర్ణమి రోజున గురువును పూజిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీబీఐటీ ప్రొఫెసర్ సురేష్‌బాబు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం శిక్షణ కేంద్ర ప్రముఖ్ కటుకూరి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో..

మణికొండ: గురుపౌర్ణమిని పురస్కరించుకుని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఆదివారం ప్రత్యేక పూజలు, గురువుల సన్మానాలను నిర్వహించారు. తమకు విద్య, క్రీడలు నేర్పిన గురువులను కలిసిన విద్యార్థులు ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. మణికొండలోని రవళి కన్మణి వెల్నెస్ కేంద్రంలో జరిగిన గురుపూజోత్సవంలో రవళిని ఆమె శిష్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మూర్తి, జతిన్, రవీందర్, వెంకట్, మాధురి, అరుణ, అనిత తదితరులు పాల్గొన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో రెజ్లింగ్ విద్యను నేర్పిన రాములు వస్తాద్‌ను ఆయన శిష్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో



ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

కిషోర్, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో గురుదక్షిణామూర్తి, సాయిబాబా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉపాధ్యాయులకు సత్కారం..

రాజేంద్రనగర్: శివరాంపల్లిలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో గురు పౌర్ణమి సందర్భంగా ఆచార్యులకు, కర్మాచార్యులకు సమితి అధ్యక్షులు పెండ్యాల చంద్రమోహన్ నగదు బహుమతి ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గున్నాల దశరథ్ రెడ్డి, సమితి కార్యదర్శి శ్రీకాంతాల రమేష్, సమితి ఉపాధ్యక్షులు సదాల చంద్రారెడ్డి, పాఠశాల కమిటీ కార్యదర్శి గొట్టి అనిల్, సమితి సహ కార్యదర్శి షీలా సంతోష్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ కందాడ జనార్దన్ రెడ్డి, చెరుకుపల్లి సింహంరెడ్డి, కమిటీ సభ్యులు దాసరి సత్యనారాయణ, గుమ్మడి మోహన్ రెడ్డి, ఆకుల జగదీష్, పాఠశాల పూర్వ విద్యార్థి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



బొర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను సన్మానిస్తున్న నీరటి తన్విరాజు, మాజీ ఎంపీపీ మల్లేష్

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. ఆయన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం శంషాబాద్ మండల జెడ్పీటీసీ నీరటి తన్విరాజుముదిరాజ్, మాజీ ఎంపీపీ మల్లేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

'బీజేపీ నాయకులే దీక్ష చేయడం విడ్డూరం'

అఫ్జల్‌గంజ్: ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచితే తిరిగి బీజేపీ నాయకులే దీక్ష చేయడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం దేశంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ప్రభుత్వం పదేళ్లలో పదుల సంఖ్యలో ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ఆదివారం గౌరి సతీష్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నిరుద్యోగుల కోసం దీక్షకు కూర్చోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. 8 నెలల క్రితం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 31,500 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. వివిధ గ్రూప్‌ల పరీక్షలు కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు.

ముదిరాజ్‌లకే మొదటి ప్రాధాన్యం



జ్ఞానేశ్వర్‌ను సన్మానించిన మంచిరేవుల ముదిరాజ్ సంఘం నాయకులు

మణికొండ: రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్‌ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన పథకాలు, నిధులను రాబట్టేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటీవ్ సొసైటీ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయనతో పాటు నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ జి.విజయ్‌బాబులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లకు ఉచిత చేపపిల్లలు, వలలు, ఇతర సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న ముదిరాజ్‌లకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తమ్మలి నర్సింహాలతో పాటు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కె. అశోక్‌యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం. ప్రవీణ్ యాదవ్, కౌన్సిలర్‌లు జి.శివారెడ్డి, ఉషారాణి, గోపాల సునీతగణేష్, లంకల పద్మవీరారెడ్డి, నాయకులు దశరథ్‌యాదవ్, యాదగిరి, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మినీ థియేటర్ ప్రారంభం



మినీ థియేటర్‌ను ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

హఫీజ్‌పేట్: మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీబీ స్టూడియోస్ మినీ థియేటర్‌ను ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సంజీవరెడ్డి, యాదగిరి గౌడ్, శేరి సతీష్‌రెడ్డి, ఆదినారాయణ, జీవిరెడ్డి, రాజేష్, శ్రీనివాస్, సత్యం, యువ నాయకులు ప్రసాద్, లక్ష్మణ్, మూర్తి పాల్గొన్నారు.



శివసాయినగర్‌లో బోనాలు

బైరాగిగూడ శివసాయి నగర్ కాలనీలో ఆదివారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులంతా ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు తరలివచ్చి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

– సాక్షి, సిటీబ్యూరో

ఘనంగా వనమహోత్సవం



వనమహోత్సవంలో మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కార్పొరేటర్ భూపాల్‌గౌడ్

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని భవానీ కాలనీలో ప్రజలకు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ భూపాల్‌గౌడ్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ వాసులందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవానీ కాలనీ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శైలజా జ్ఞానేష్, జనరల్ సెక్రటరీ వెంకటేష్, ట్రెజరర్ నాగేశ్వరిరెడ్డి, కమిటీ సభ్యులు చక్రధర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, కిరణ్ బుడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్‌లో అమ్మవారి ఘటం ఉత్సవాలలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఘటాలను ప్రతి సంవత్సరం బస్తీలో ఊరేగింపుగా తీసుకెళ్తామని పోచమ్మ దేవాలయం నిర్వాహకులు తెలిపారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలను వారం రోజుల ముందు నుంచి ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. అమ్మవారి దివ్యాశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతున్నానన్నారు. బోనాలను దృష్టిలో ఉంచుకొని జీహెచ్ఎంసీ ద్వారా దేవాలయాలలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. బాబుల్‌రెడ్డినగర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శాకంబరీ అలంకారంలో అన్నపూర్ణాదేవి

రాయదుర్గం: ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని అమ్మరు శాకంబరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో అన్నపూర్ణాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు, అర్చకులు, ఆలయ మేనేజింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు





పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



పూజల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా



పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత కార్తీక్‌రెడ్డి



రాజేంద్రనగర్: ఆషాఢమాసం బోనాల పండుగను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బోనాన్ని అమ్మవారి దేవాలయాలకు తీసుకెళ్లి, నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివ సత్తుల శివాలు, తీన్మార్ చప్పుడు.. యువతీ, యువకుల నృత్యాల మధ్య పలు ప్రాంతాల్లో ఊరేగింపులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,



బోనాల ఉత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్‌లు తోకల శ్రీనివాస్ రెడ్డి, సంగీత గౌరీ



శంకర్, అర్చన జయప్రకాష్‌లు ఆయా ప్రాంతాల్లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్నారు.

శంషాబాద్‌లో..

శంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీలో ఆదివారం బోనాలు ఘనంగా జరిగాయి. అమ్మవారి ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పట్టణంలోని సిద్దాంతి కట్టమైసమ్మ, పోచమ్మ బస్తీలోని పోచమ్మ దేవాలయం, ఆర్‌బీనగర్, మధురానగర్, కాపుగడ్డ ఎయిర్‌పోర్టు కాలనీలో తదితర బస్తీల్లోని ఆలయాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, మాజీ సర్పంచ్ ఆర్. గణేష్‌గుప్తా, నార్సింగి ఏఎంసీ మాజీ చైర్మన్, డి. వెంకటేష్‌గౌడ్, కౌన్సిలర్లు మేకల వెంకటేష్, వై. కుమార్, అజయ్, విజయలక్ష్మీ, పుష్పలత,భారతమ్మ, నాయకులు మురళి, సంతోష్‌గౌడ్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పి. కార్తీక్‌రెడ్డి పట్టణంలోని ఆర్‌బీనగర్, మధురానగర్ తదితర బస్తీల్లోని ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు చక్రధర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.